
ప్రజాశక్తి
మంగళవారం 11 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వైసిపికి మేయర్ దంపతులు గుడ్ బై..

నెల్లూరు సిటీ : అధికారపార్టీ ఒత్తిళ్లకు తట్టుకోలేక రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ అన్న వెంట నడవలేకపోయామని, ఎన్నో అవమానాలు భరించామని, వ్యక్తిగతంగా ఆయనను విమర్శించామని మళ్లీ ఆయనతో నడిచేందుకు వైసిపికి రాజీనామా చేస్తున్నామని మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలోని తన ఛాంబర్ లో సోమవారం వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అధికార వైసిపిని శీధర్ రెడ్డి వీడినప్పుడు తాము కూడా ఆయన వెంటే నడిచేందుకు సిద్ధమై మేయర్ పదవికి కూడా రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డామన్నారు. అధికార పార్టీ నేతలు తమను తిరిగి వైసిపికిలోకి రావాలని బెదిరించి, తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. విధిలేని పరిస్థితుల్లో వైసిపిలోకి వెళ్లామన్నారు. శ్రీధర్ రెడ్డి పై విమర్శలు చేయాలని తమపై ఒత్తిడి తెచ్చారని, అయినా ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన శ్రీధర్ అన్న పై తమకు గౌరవంతో పాటు భక్తి కూడా ఉందన్నారు. పొరపాటు జరిగి ఉంటే క్షమించాలని వేడుకున్నారు.



మాట్లాడుతున్న మేయర్ స్రవంతి దంపతులు

మంత్రి పదవులపై తీవ్ర ఉత్కంఠ..!

- కేంద్రంలో 'వేమిరెడ్డి'కి నిరాశ
- రేసులో 'ఆనం' 'కోటంరెడ్డి'
- నారాయణకు బెర్త్ ఖరారేనా
- నేడు టిడిఎల్పి సమావేశం

రాష్ట ముఖ్యమంత్రిగా రేపు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆదే వేధికపై నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకారం ఉంటుంది. ఇందుకోసం విజయవాడలో విస్తృతమైన చర్చలు సాగుతున్నట్లు సమాచారం. సోమవారం సాయంత్రం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన చంద్రబాబునాయుడు ఇందుకోసం కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. జిల్లా నుంచి మాజీ మంత్రి పి.నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. మరో పదవి కోసం సీనియర్ నేత ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మధ్య పోటీ నెలకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నేడు ఉదయం టిడిఎల్పి సమావేశం అనంతరం ఎన్‌డిఎ సమన్వయ సమావేశం అనంతరం కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రి పదవులపై ఉత్కంఠ నెలకొంది.

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

రాష్ట్రంలో నూతంగా ఏర్పాటు కానున్న ఎన్‌డిఎ ప్రభుత్వంలో మంత్రి పదవులు ఎవరికి వరిస్తారోననే ఉత్కంఠ సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం పదవి వస్తుందని చివరి వరకు ఆశపడ్డ నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నిరాశే మిగిలింది. బిజెపి ఎక్కువ స్థానాలు కోరడంతో ఆయనకు ఛాన్స్ దూరమైనట్లు తెలుస్తోంది. మలివిడతనైనా ఆయనకు అవకాశం ఇస్తారని పార్టీ నేతలంటున్నారు. రేపు రాష్ట్రముఖ్యమంత్రిగా ఎన్.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. నూతన మంత్రి వర్గ స్థానం కోసం జిల్లా నుంచి నలుగురు నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబునాయుడు తన నివాసంలో మంత్రివర్గ కూర్పునకు సంబంధించి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. బిజెపి, జనసేన రెండు పార్టీలు ప్రభుత్వంలో చేరనుండడంతో ఆచీతూచీ అడుగులేస్తున్నట్లు సమాచారం. సోమవారం సాయంత్రం జనసేన శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి, అందులో తమవారికి ఏయే పదవులు కావాలో చేర్చించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఢిల్లీ బిజెపి సమావేశం నిర్వహించినట్లు పార్టీవర్గాల ద్వారా తెలిసింది. నేడు ఉదయం విజయవాడలో టిడిఎల్పి సమావేశం నిర్వహించనున్నారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న తరువాత ఎన్‌డిఎ పక్షాల సమన్వయ సమావేశం నిర్వహిస్తారని తెలిసింది. మంత్రివర్గంపై ఓ అవగాహన వస్తుందని ఆపార్టీ ముఖ్యనేత, మంత్రిపదవి ఆశిస్తున్న ఒకరు తెలిపారు. జిల్లాలో మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోననే ఆంశంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



ఆనం రామనారాయణరెడ్డి



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



పొంగూరు నారాయణ



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఎవరి ప్రయత్నాలు వారివే..!

రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కోసం జిల్లాకు చెందిన ఎంఎల్ఎలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నట్లు సమాచారం. చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. కొందరు బిజెపి నేత వెంకయ్యనాయుడు ద్వారా ఒత్తిడి తెచ్చారనే ప్రచారం సాగుతోంది. రాష్ట్ర కేబినెట్‌లో మాజీ మంత్రి పి. నారాయణ పేరు దాదాపు ఖారైనట్లు విశ్వసనీయ సమాచారం. 2014 టిడిపి ప్రభుత్వంలో నారాయణకు ఎంఎల్‌సి పదవి ఇచ్చి, మున్సిపల్‌శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. అదే సమయంలో అమరావతి అభివృద్ధిలో ఆయన కీలకంగా వ్యవహరించారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలు స్వీకరించడానికి, రాజధాని నిర్మాణ సమయంలోనూ ఆయన కీలకంగానే ఉన్నారు. సిఆర్‌డిఎకి ఒక మంత్రిత్వశాఖగా చేస్తారా? మున్సిపల్ శాఖలోనే కొనసాగిస్తారా అనే చర్చసాగుతోంది. టిడిపికి ఆర్థిక సహకారం అందించడంతోపాటు, చంద్రబాబుకు దగ్గరగా ఉన్నారు. లోకేష్‌కు మాస్టర్ కావడంతో అవకాశం వస్తుందని చెబుతున్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎ మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. ఇదే చివరి అవకాశం కావడంతో తనకు ఇస్తారని ఆశపడుతున్నారు. స్పీకర్ పదవి ఇస్తారనే ప్రచారం సాగుతోంది. సీనియర్ నేతగా, శాసనసభ, చట్టాల పట్ల అనుభవం ఉన్న వ్యక్తిగా పేరుంది. విజయవాడలో ఉండి ఆయన ప్రయత్నాల్లో ఆయన ఉన్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వైసిపి నుంచి బయటకొచ్చి ఆపార్టీని ఇరకాటంలో పెట్టడంతోపాటు, టిడిపి నేతలకు నూతనోత్సాహం ఇచ్చారు. ఇప్పటికే నారా లోకేష్‌ను కలిశారు. ఆయన కూడా శ్రీధర్‌రెడ్డిపట్ల సానుకూలంగా ఉన్నారనే సమాచారం అందుతోంది. సీనియర్ నేత మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఎంఎల్ఎ టికెట్ ఇవ్వకుండానే చివరి వరకు ఇబ్బందులు పెట్టిన పార్టీ పెద్దలు ఆయనకు మంత్రి పదవి విషయంలో సానుకూలంగా స్పందిస్తారా అనే అనుమానాలున్నాయి. ఎవరికి ఇప్పుడు మంత్రి పదవి ఇచ్చినా అది రెండన్నర సంవత్సరాలు మాత్రమే ఉంటుందని తరువాత మరొకరికి అవకాశం ఇస్తారనే తెలుస్తోంది. నేడు మంత్రి వర్గ విస్తరణ, పేర్లు బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.. మంత్రి పదవి కోసం పి. నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంత్రిపదవి ఆశిస్తూ, ప్రయత్నాలు చేస్తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

16న జనసేన విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన అభ్యర్థులు పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించడాన్ని పురస్కరించుకొని నగరంలో ఈ నెల 16వ తేదిన జనసేన పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా నేత నూనె మల్లికార్జున యాదవ్ ప్రకటించారు. జనసేన పార్టీ జనసేన అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం నగరంలోని ఆమని గార్డెన్స్ లో పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా నేత నూనె మల్లికార్జున యాదవ్ సమక్షంలో జరిగిన సమావేశంలో కీలక విషయాలు చర్చించారు. జనసేన పార్టీ పోటీ చేసిన 21 స్థానాల్లో ఘన విజయం సాధించడం పట్ల నేతలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలంటే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావాల్సిన అవసరం ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. 16 జరిగే విజయోత్సవ ర్యాలీ విజయవంతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని పిలుపునిచ్చారు. చిరంజీవి యువసేన, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, మండల అధ్యక్షులు, వీర మహిళలు, డివిజన్ ఇన్‌ఛార్జీలు ఉన్నారు.

చంద్రబాబును కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని సోమవారం కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద సూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజ కవర్గ విషయాలపై చర్చించారు.



చంద్రబాబునునాయుడును కలిసిన ఇంటూరి

'ఇంటూరి' విజయం చారిత్రాత్మకం

ప్రజాశక్తి - కందుకూరు : గతంలో ఎన్నడూ లేని విధంగా కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణంలోనే 7,400 మెజారిటీ సాధించడం చారిత్రాత్మక విజయం అని మైనార్టీ నాయకులు సయ్యద్ అరిఫుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం బడేవారిపాలెం లోని స్వగృహంలో అరిఫుద్దీన్ ఇంటూరి నాగేశ్వరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో పాటు ఐదుగురు ఆంధ్రులకు క్యాబినెట్ లో స్థానం కల్పిం చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వీరి పాలనలో ప్రజలకు మంచి జరగాలని కాంక్షిస్తూ జిల్లాలోని ప్రఖ్యాత కసుమూరు దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన, శాంతియుతమైన పరిపాలన అందించాలని అరిఫుద్దీన్ ఆకాంక్షించారు.



గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతత్వ సురక్ష పథకం కింద మండలంలోని 36 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు సోమవారం నిర్వహిం చారు. వైద్య అధికారిని సాయి ప్రియాంక గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా చేశారు. రక్తహీనత, హై రిస్కులో ఉన్న ఏడుగురు గర్భిణులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసద ఽపాయాలు కల్పించారు. గర్భిణుల ందరూ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేయించుకోవాలని వైద్య అధికారిని వారికి సూచించారు. ఎఎన్ఎంలు వైజి సిబ్బంది పాల్గొన్నారు.



గర్భిణులకు పరీక్షలు చేస్తున్న దృశ్యం

'ఆక్స్‌ఫర్డ్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమి విద్యార్థి ఎ శ్యామ్ సిద్విలాస్ , అల్ ఇండియా ర్యాంక్ (2,204) సాధించాడని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అటు రాష్ట్ర స్థాయి ఫలితాల్లో గానీ జాతీయ స్థాయి ఫలితాల్లో గానీ అన్నిటిలో తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని, ముందు ముందు కూడా జరిగే పరీక్షలలో మంచి అధ్భుత ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యార్థులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అబి నందించిన విద్యాసంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్ షావుల్ హమీద్ ఉన్నారు.



ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ఉన్నం భాస్కర్

ఎంఎల్ఎకి బిసి ఉద్యోగుల సత్కారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

విశాఖపట్నం దక్షణ నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ వంశీకృష్ణయావవ్‌ను సీమాంధ్ర బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చిట్టబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కొడవలూరు మహిళా నాయకులు కామాక్షి యాదవ్ సోమవారం కలిసి సత్కరించారు. బిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు.



టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి భారీ విజయాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమలనాయుడు తెలిపారు. నగర నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన డాక్టరు డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకులు పత్తి జయరామయ్యనాయుడు ఆధ్వర్యంలో శివాల యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నగరం 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేటలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం ఎదుట 108 టెంకాయలు కొట్టారు. అనంతరం తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడు మాట్లాడుతూ నగరం స్మార్ట్ సిటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24 గంటలు డ్రింకింగ్ వాటర్ సరఫరా , నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేసేందుకు టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, పూర్తియిన వాటిని లబ్దిదారులకు పంపిణీ చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం నారాయణ వల్లనే సాధ్యమౌతుందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలల్లో టిడిపి జెండాను రెపరెపలాడించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా కేంద్రం నుంచి భారీ స్థాయిలో నిధులు తీసుకోచ్చి జిల్లాను అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పలువురికి 'సోమిరెడ్డి' పరామర్శ

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేతలు సానుభూతిపరుల కుటుంబాలను సోమవారం సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పినిశెట్టి రమణయ్య, పాలపర్తి సుబ్రహ్మణ్యం, గొత్తల కష్ణమ్మ, రమిసెట్టి సుబ్బమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో తెనాలి రమణయ్య, బద్వేల్ చిన్న కృష్ణయ్య, సురేంద్ర యాదవ్, గోపికృష్ణ, కిషోర్ యాదవ్, సుమన్, వంశీయాదవ్, సురేంద్ర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కరిముల్లా, పాల్గొన్నారు.



రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం ఖాయం

ప్రజాశక్తి-మనుబోలు

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడం ఖాయమని జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశం కోసం నరేంద్ర మోడీ, రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం ప్రధాన పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం దశ దిశ మారబోతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా మంచి మెజార్టీతో ఎన్డీఏ అభ్యర్థులందరినీ గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, పవన్ కళ్యాణ్‌ని మంచి మెజార్టీతో గెలిపించారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రసాద్, కంటే సుధాకర్, పవన్, కోటేశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీహరి, పిచ్చయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఐద్వా నూతన కమిటీ..

ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -నెల్లూరు

రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ శాఖ ప్రాంతంలోని మల్లయ్య గుంటలో ఐద్వా నూతన కమిటీ ఎన్నికైంది. నూతన కమిటీ 9 మందితో ఏర్పడిందని ఐద్వా రూరల్ నాయకురాలు శంషాద్ పేర్కొన్నారు. సోమవారం శాఖ సమావేశం అనంతరం ఐద్వా శాఖ సభ్యులందరి అంగీకారంతో ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులుగా చంద్రకళ ఇంద్రజ కోశాధికారిగా ఉమా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా రూరల్ నాయకురాలు శంషాద్ పాల్గొని మహిళల హక్కుల సాధన కోసం ఐద్వా సంఘం చేస్తున్న పోరాటం, సాధించిన విజయాలు వివరించారు. వైఎస్ఆర్ నగర్ శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, బీడీ కార్మిక సంఘం నాయకులు షబ్బీర్ ఉన్నారు.

'సోమిరెడ్డి' విజయాన్ని కాంక్షిస్తూ పూజలు

ప్రజాశక్తి-మనుబోలు : సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి గెలిస్తే వేనాడులో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని జనసేన నాయకులు జాకీర్ తెలిపారు. ఈ సందర్భంగా వేనాడు దర్గాకు వెళ్లి 100 టెంకాయలు కొట్టి తమ ముక్కులను తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా సోమిరెడ్డి ఆయురారోగ్యాలతో మా దేవుడి ఆశీస్సులతో అంతా మంచి జరగాలని కోరుకున్నారు. ఆ అల్లా దయతో సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి.. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలొచ్చారు.. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత.. కార్యకర్తలకు అండగా నిలబడింది కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అని అన్నారు. తాను కష్టకాలంలో ఉన్న సమయంలో శ్రీనివాసులు రెడ్డి ఎంతో అండగా ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. బాలకృష్ణ మదిలో స్థానం సంపాదించుకోవడం ఆషామాషీ కాదని.. అది కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికే సాధ్యమన్నారు. శ్రీనివాసులు రెడ్డికి త్వరలో మంచి పదవి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థి రాజకీయాల సమయంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వద్ద సాయం పొందిన వారందరూ ఇప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలుగా ఉన్నారని గుర్తు చేశారు.జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ఉండాలంటే శ్రీనివాసులు రెడ్డికి, అబ్దుల్ అజీజ్ కి పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దానికోసం తాను కూడా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ బాలకష్ణ పుట్టినరోజు వేడుకలని వేలాది మంది అభిమానుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.. ఆయన అభిమానం ప్రేమను సంపాదించుకోవడం తనకు పూర్వజన్మ సుకృతం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మనాయుడు, కావలి టీడీపీ సీనియర్ నేత సుబ్బానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు సుజయ్ బాబు, జిల్లా ప్రధాన కిషోర్, కాకు మురళి రెడ్డి ముఖ్య నేతలు మాట్లాడారు పాల్గొనవారు ఎన్.బి.కె ఫాన్స్ జిల్లా అధ్యక్షులు వై. రవి, బాష, గిరి, టిడిపి నగర అధ్యక్షులు మావిడల మధు పాల్గొన్నారు.



నెల్లూరులో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

కందుకూరు : సినీ హీరో నందమూరి బాలకష్ణ పుట్టినరోజు వేడుకలు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాలయ్య అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేశారు. బాలయ్య బాబుకు హదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, వేముల గోపాల్ రావు, మాదాల లక్ష్మీనరసింహం ఉన్నారు.



కందుకూరులో..

గుడ్లూరు : సినీ హీరో నందమూరి బాలకష్ణ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా గుడ్లూరు బస్టాండ్ సెంటర్లు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు కోలహాలంగా వేడుకలు సోమవారం నిర్వహించారు. తొలుత జండా ఆవిష్కరణ కార్యక్రమం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు అనంతరం ఫలహారాలు పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు జనిగిరిల నాగరాజు ,పువ్వాడి వేణుగోపాలు, మేకపోతులు రాఘవయ్య, చెన్నారెడ్డి మహేష్ ఉన్నారు.

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : వలేటివారిపాలెం బస్టాండ్ సెంటర్లో నందమూరి బాల కష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేశారు. బాలయ్య బాబుకు హదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. వలేటి మధుసూదన్ రమేష్ అంజయ్య ఆకుమని ఆంజనేయులు మహేష్ కొండయ్య ఉన్నారు.

వైభవంగా నృత్యోత్సవం



ప్రజాశక్తి-కావలి : సంయుక్త నృత్య కళానిలయం నాట్యగురువు లిఖిత.గంగపట్నం ఆధ్వర్యంలో కావలి పట్టణం, వాయు నందన ప్రెస్ రోడ్డులో ఉన్న శ్రీ శ్రీనివాసం కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి కూచిపూడి, జానపద నృత్యోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ నృత్యోత్సవంలో కావలి పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు.జయచంద్ర నాయుడు సమర్పించిన "శ్రీ శ్రీనివాస - పద్మావతీదేవి కళ్యాణ నృత్య రూపకం" చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జబర్దస్త్ షో కమీడియన్ అప్పారావు, ఢీ, శ్రీదేవి డ్రామా కంపెనీ కొరియోగ్రాఫర్ శివ మాస్టర్‌లు, అతిథులుగా డాక్టర్ బి.సతీష్, ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు.జయచంద్ర నాయుడు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి.మాధవీలత దంపతులు, డాక్టర్ విజయ్ భాస్కర్, డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి.శివ ప్రసాద్ - జయంతి దంపతులు, డాక్టర్ రమ్య, మాజీ కౌన్సిలర్ గంధం.ప్రసన్నాంజనేయులు, పి.చిట్టిబాబు- సుజాత దంపతులు, విశ్రాంత లెక్చరర్ ఎమ్ వి ఎన్ ప్రసాద రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా.రఘుకుమార్ రెడ్డి, ఎమ్ అజిత్ బాబు, పెంచలనరసింహ రెడ్డి, జి.కళ్యాణి, ఆర్.నాగరాజు -రేఖ దంపతులు, డి.బాలకోటయ్య, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవ సంబరాలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఎంఎల్ఏగా ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడంతో ఆత్మకూరు మున్సిపల్ 19వ వార్డులో శివాలయం వీధిలో నాయకులు, యువత ఆధ్వర్యంలో సోమవారం విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ ఆత్మకూరు పట్టణ టిడిపి సీనియర్ నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనకు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఆయన కేక్ కట్ చేసి ఆనం రామ నారాయణరెడ్డి గెలుపు కోసం కష్టపడిన 19వ వార్డు నాయకులకు కార్యకర్తలకు మరియు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డులో ప్రజలను అడిగి వారి సమస్యలను వార్డులో సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమస్యలను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా ఈ సమస్యలన్నీ పరిష్కారమయ్యే విధంగా చేస్తామని వారికి తెలిపారు.

మలేరియా నివారణపై మాసోత్సవాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ అశోక్, డాక్టర్ నాగేంద్ర, సబ్ ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగునీరు నిల్వ ఉండుటవలన మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున మండల ప్రజలందరూ మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమల పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ దోమతెరలు వాడుట వల్ల దోమల భారీ నుండి కాపాడుకోవచ్చన్నారు. ఎవరైనా రెండు రోజులకు మించి జ్వరంతో బాధ పడుతున్న యెడల వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్‌కె ఖాదర్ బాషా, పిహెచ్ఎన్ సుబ్బమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు శ్యామలమ్మ, సత్యవతి, హెల్త్ అసిస్టెంట్లు షబ్బీర్, పెంచల్ రెడ్డి, ప్రసాద్, అబ్దుల్ ఖాదర్, ల్యాబ్ టెక్నీషియన్ మేరా మోహిద్దీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారం అందజేత



ప్రజాశక్తి-కావలి : కావలి 39వ వార్డులో నివసిస్తున్న పెయింటర్ కాలేషా కుమార్తె 'రేష్మా'కు ఇంటర్మీడియేట్‌లో 921/1000 మార్కులు సాధించిన సందర్భంగా పేదరాలైన ఆమెకు కావలి నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలను పురస్కారంగా అందజేశారు. కాగా విద్యార్థిని కావలి నారాయణ కాలేజీలో చదివింది. ఉన్నతమైన మార్కులు తెచ్చుకున్న విద్యార్థినికి సహాయం చేసేందుకు బాలయ్య బాబు అభిమానులు ఆమెను నారాయణ కాలేజీలో ఫీజులు లేకుండా డిగ్రీ కోర్స్‌లో కూడా చేర్పించారు. తమ అభిమాన హీరో నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ ఎం.ఎల్.ఎ.గా హిందూపురంలో గెలుపొందిన సందర్భంగా, అయన జన్మదినం రోజున పేద విద్యార్థినికి ప్రతిభా పురస్కారం అందజేశామని బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు జ్యోతి బాబురావు తెలిపారు. కాగా విద్యార్థినికి కావలి నూతన ఎం.ఎల్.ఎ. దగ్గుమాటి వెంకట (కావ్య) క్రిష్ణారెడ్డి చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. బాలకృష్ణ అభిమానులు చవల రామకృష్ణ, గుత్తికొండ కిషోర్‌బాబు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, అక్కిలిగుంట సూర్యప్రకాష్‌రావు, బొల్లా వేణు, చంద్రశేఖర్, ఆత్మకూరి నాగరాజు, చిట్టబత్తిన మాల్యాద్రి, పొట్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు అవసరం

ప్రజాశక్తి-బిట్రగుంట : మానసిక వికాసానికి క్రీడలు చాలా అవసరమని కావలి ఎఎంసి మాజీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మే నుండి సుమారు 40మంది పిల్లలకు సమ్మర్ ఫుట్‌బాల్ క్యాంపును నవీద్ ఆధ్వర్యంలో రైల్వే ఇంగ్లీష్ మీడియం క్రీడ మైదానంలో నిర్వహించారు. సమ్మర్ క్యాంప్ పాల్గొన్న పిల్లలకు జెర్సీలు, షూ, షాట్లను అందజేశారు. ఈ సందర్భంగా దేవరాల సుబ్రమణ్యం మాట్లాడుతూ బిట్రగుంటలో ఎక్కువమంది క్రీడలతోనే కేంద్ర ప్రభుత్వంలో, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు నైనల్, కోచ్ రవికాంత్, నూరుల్లా, రాజు, మద్దిబోయిన శేషాద్రి యాదవ్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సజ్జన్‌రాజ్, పవన్, మహేంద్ర, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరంలో డ్రెయినేజీలలో మురుగు నీరు నిల్వ ఉండి రాత్రి సమయంలో దోమలతో గ్రామస్థులు అల్లాడుతుండేవారు. స్థానిక టిడిపి నాయకులు కోనంకి శ్రీనివాసులు నాయుడు గ్రామంలో వీధుల్లో పేరుకుపోయిన చెత్తనుగమనించి పారిశుధ్య పనులు చేపట్టారు. వర్షాలు ప్రారంభమైనందున దోమలు, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రెయినేజీలలో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించారు. డ్రెయినేజీల ద్వారా మురుగునీరు బొగ్గేరులోకి వెళ్లేందుకు కంప చెట్లను తొలగించి, కాలువలను చేశారు. జెసిబి యంత్రం ట్రాక్టర్ ద్వారా తొలగించారు.

బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



ప్రజాశక్తి-కోవూరు : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సలహాలు, సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఖాదర్‌వలి తెలిపారు. మండలంలోని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా జరుగుతోన్న కార్యక్రమాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సిహెచ్ఓ నరసమ్మ, పిహెచ్ఎన్ కృష్ణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్‌కె ఇలియాజ్, ఉమామహేశ్వరి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-సంగం : సంగం గ్రామంలో ఇటీవల మరణించిన మూడు కుటుంబాలను సోమవారం నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల మరణించిన కాలం బుజ్జి రెడ్డి, చిట్టమూరు వినోద్‌తో పాటు యాక్ట్ రిపోర్టర్ ఖాదర్‌బాషా తండ్రి లాలా మస్తాన్ కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు ధార్మిక కార్యక్రమాలతో పాటు అర్ధాంతరంగా చనిపోయిన కుటుంబాలను పరామర్శించడం, అలాగే వారికి మనోధైర్యం ఇవ్వాలనే సదుద్దేశంతో ప్రత్యేకంగా పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



ప్రజాశక్తి-కావలి : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎక్స్టెన్షన్ వైస్ ప్రెసిడెంట్ ఎదురు రామకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం వాసవి క్లబ్ ఆదేశాల మేరకు కావలి పట్టణం 2వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు 35స్కూల్ బ్యాగ్స్, లడ్డులు, చాక్లెట్లు, బిస్కెట్లు, పెన్స్ పంచారు. ఈ కార్యక్రమంకు క్లబ్ జెడ్.సి. కామిశెట్టి విక్టర్, ప్రెసిడెంట్ ఇన్నమూరి హేమలత పెన్నేల్లను, వి కె ఎస్ పి జానక్షర్ ఉత్తి కుమారి మనవడు పుట్టినరోజు సందర్భంగా స్కూల్ బ్యాగ్స్, పెన్స్, పాప్స్ జడ్.పి. ఆన నేరెళ్ల సుధారాణి పిల్లలకు బిస్కెట్లు, పానుగంటి జ్యోతి లడ్డులు, కోశాధికారి బనా శశిగిరి గీతాదేవి చాక్లెట్లు సౌమ్య 2స్కూల్ బ్యాగ్స్ అంగన్‌వాడీ పిల్లలకు పంచారు. ఈ కార్యక్రమంలో గాదంశెట్టి.నివాసులు, మన్నా హరిబాబు, పానుగంటి సులోచన, మన్నా దీప్తి ప్రశాంతి పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత లెజెండ్స్ ప్రెసిడెంట్ ఇన్నమూరి హేమలత, సెక్రటరీ మన్నా రజని, కోశాధికారి శశగిరి గీతాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి మున్సిపాలిటీలో పని చేసే పారిశుధ్య కార్మికుల పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ షేక్ సికిందర్‌కు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎన్నో సందర్భాల్లో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లినప్పటికీ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని కార్మికులకు జనవరి ఫిబ్రవరి నెలలో హెల్త్ అలవెన్స్‌లు, సంక్రాంతి కానుక వెయ్యి రూపాయలు, సమ్మె కాలం జీతం, సుమారు 5నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఇవ్వలేదని అంతేకాకుండా డైలీ కార్మికులకు రెండు నెలల జీతాలు తోపాటు కొబ్బరి నూనె, సబ్బులు, యూనిఫారం, ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఇవ్వలేదని ముఖ్యంగా తక్కువ జీతాలతో పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులను అవుట్సోర్సింగ్‌లో చేర్చుకోవాల్సి ఉన్నప్పటికీ వారి స్థానంలో కొత్తవారిని చేర్చుకోవడం చాలా అన్యాయమన్నారు. కార్మికులు పనుల్లో పుష్కాట్లు లేక పనిముట్లు సక్రమంగా లేక పనుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం కార్మికుల సమస్యలు పరిష్కరించక పోవ డం చాలా దారుణమైన విషయం అని తెలిపారు. ఈ విషయాలను కమిషనర్ దృష్టికి చాలాసార్లు తీసుకొని పోయామని ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా కార్మికుల అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పరిష్కరించకపోతే త్వరలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి కృష్ణయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్ పరుసు జేమ్స్, కె.బాబు, వై క్రాంతి కుమార్, శివకోటయ్య మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, పల్లిపాటి అనిత, గద్దె రాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ఉపాధి' సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో జరుగుతోన్న ఉపాధి హామీ పనులలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఉపాధి హామీ పిడి వెంకట్రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ సీజన్ ముగిసి మూడు నెలలు అయిందన్నారు. పనుల్లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే అన్ని మండలాల్లో, అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామాల్లో కూలీలకు చట్ట ప్రకారంగా రూ.300 కూలీలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా పని ప్రదేశంలో తాగునీరు, నీడ, మెడికల్ కిట్టు లాంటి వసతులు కల్పించాలని కోరారు. జిపిఎస్ విధానాన్ని తీసివేయాలన్నారు. కాలువ పని చేసే కూలీలు క్రమంలో ఫొటో కోసం మళ్లీ వెనక్కి రావడం రావాలంటే కూలీలకు కష్టంగా ఉందని ఈ విధానాన్ని తీసేయాలని కోరారు. పని ప్రదేశానికి వెళ్లాలంటే కూలీలకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం ఐదు కిలోమీటర్ల దాటితే రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పడం బాధాకరమన్నారు. ఇలా కాకుండా మూడు కిలోమీటర్లు దాటితే రవాణా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అడిగారు. పిడి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని ఉపాధి హామీ పనులను జిల్లా అంతట ప్రారంభించి అన్ని గ్రామాలలో పటిష్టంగా జరిగే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో వ్య.కా.సం. జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమ రాజు, జిల్లా కమిటీ సభ్యులు భూలోకం కాంతారావు, బెల్లంకొండ నాగమ్మ, తంబి రమణయ్య, జి.విజయ్‌కుమార్, ఎం.రాధా కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న వ్యకాసం నాయకులు

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్



ప్రజాశక్తి-కావలి రూరల్

చట్టబద్ధత లేకుండా ప్రభుత్వ, కలెక్టర్ అనుమతులు లేకుండా 27మంది కొత్త కార్మికులను విధులలో తీసుకొనే అధికారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు లేదని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కొంత ప్రలోభాలకు ఆశపడి, మాజీ ఎంఎల్ఎ ప్రతాప్ కుమార్ రెడ్డి చెప్పారనో 27మంది కొత్తవారిని మున్సిపల్ కార్మికులుగా చేర్చుకొని 10మందికి జీతాలు రాయడం చట్ట విరుద్ధమన్నారు. మున్సిపల్ కార్మికులుగా కొత్తవారిని చేర్చుకోవాలంటే మున్సిపల్ తీర్మానం ఉండాలన్నారు. అలా లేకపోతే మున్సిపల్ కమిషనర్, ఆర్‌డిఓ తీర్మానించి జిల్లా ఆప్కాస్‌కు పంపించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ 27మంది కార్మికులను చేర్చుకొని వారికి జీతాలు ఎలా పెడతారని ప్రశ్నించారు. జిల్లా ఆప్కాస్‌లో సమాచారం తెలుసుకున్నా వీరు ఎవరు పేర్లు అక్కడ లేవని తెలిపారన్నారు. మున్సిపల్ కమిషనర్ ముమ్మాటికీ ఇది ప్రభుత్వాన్ని మోసం చేయటమేనని తెలిపారు. ఈ విషయంపై నూతన ప్రభుత్వానికి తెలియజేసి త్వరలో కోర్టుకు కూడా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు చేవూరు కొండయ్య పాల్గొన్నారు.

చైర్మన్ పదవికి రాజీనామా



ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు నీలపరెడ్డి హరిప్రసాద్‌రెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పదవికి సోమవారం రాజీనామా చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఘోర పరాజయం కావడం. కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి ఓడిపోవడంతో తీవ్ర నిరాశకు గురై తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఫరూక్‌ఆలీ సంస్మరణ సభ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధ్యాయులు షేక్ గాజుల ఫరూక్ ఆలీ సంస్మరణ సభ మంగళవారం జరుగునున్నట్లు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ, జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా శాఖ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ కోశాధికారి, రెడ్‌క్రాస్ కార్యదర్శి ఉత్తమ ఉపాధ్యాయుడు షేక్ గాజుల ఫరూక్ ఆలీ సంస్మరణ సభ తేదీ 11న మంగళవారం ఉదయం 10 గంటలకు షాదీ మంజిల్‌లో జరుగుతుందన్నారు. కావున ఉదయగిరి జిల్లా ఉద్యమ నాయకులు జెవివి నాయకులు మిత్రులు అందరూ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించాలని వారు కోరారు.

ప్రభుత్వ బడుల్లో చేరాలని ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులు చేరాలంటూ ప్రభుత్వ ఎఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది ప్రచారం చేపట్టి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతుల, నాణ్యమైన విద్యాబోధన ఉత్తమమైన ఉపాధ్యాయులతో అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఫలితాలు ప్రయివేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మిన్నగా వచ్చాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ విషయాలను గుర్తించి ప్రభుత్వం కళాశాలలో పాఠశాలలో చేరాలని కోరారు. అనంతరం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యాబోధన వసతులను వారికి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థుల సమగ్రాభివద్ధికి ప్రభుత్వ పాఠశాలలే పునాది అని జి.అయ్యవారిపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ఎం.ఫణిరాజు నూతన అడ్మిషన్స్ కోసం ఇంటింటికి తిరిగి విద్యార్థులకు పౌష్టికాహారం, విలువలతో కూడిన ఉత్తమ విద్యా బోధన డిజిటల్ తరగతి గదుల నిర్వహణ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న ఉపాధ్యాయులు

'సజ్జల'పై వైసిపి నాయకుల ధ్వజం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం కావడానికి నిర్వీర్యం కావడానికి ప్రధాన కారణం సజ్జల రామకృష్ణారెడ్డి అని మండల వైసిపి సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సామాన్య ప్రజలకు అడ్డుగోడగా నిలిచి వైసిపి ప్రభుత్వాన్ని ఈ గతికి తీసుకొచ్చిన ఘనుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని దుయ్యబట్టారు. తన అభివృద్ధి కోసం తన సొంత వ్యాపార లావాదేవీల కోసం ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డిని పావుగా వాడుకుంటూ కుటిల రాజకీయాలు చేసి పార్టీని కనుచూపుమేర లేకుండా చేయడంలో ప్రధానపాత్ర పోషించిన సజ్జలకు క్షమాభిక్ష లేదని, అతన్ని ఏ ఒక్క వైసిపి నాయకుడు కానీ కార్యకర్త కానీ క్షమించడని ధ్వజమెత్తారు. వైసిపిని తిరిగి బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు జగన్ మోహన్ రెడ్డిపై ఎలాంటి కోపం లేదని ఆ విధంగా తయారుచేసింది సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు మరికొంత మందేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన తప్పులకు పరిహారం అందుకొక తప్పదని ఇంతవరకు బిల్లులు అందకుండా చేసిన ఘనత కూడా సజ్జలదేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కుటిల రాజకీయాలు నడిపే వ్యక్తులను పార్టీ నుంచి బహిష్కరించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల హక్కులు కాలరాసి స్థానిక సంస్థల దివాలా కు కారణం అయ్యాడని అక్రమంగా దోచుకున్న వేల కోట్లలో రాష్ట్రంలోని పంచాయతీ సర్పంచ్‌లకు వాటా ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న వైసిపి నేత కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి

ప్రొఫెసర్ దశరథ రామిరెడ్డి మృతి



ప్రజాశక్తి-కావలి

కావలిలోని యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో సుమారు 45 సంవత్సరాలు కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆచార్య ప్రొఫెసర్ బత్తిన దశరథ రామిరెడ్డి(79) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన సేవలు ఎన్నో వేలమందికి ఉపాధి సౌకర్యం కల్పించాయి. సుమారు 40మంది ఎం.ఫిల్స్, సుమారు 20మందికి పి.హెచ్.డి.లు అవార్డు గైడ్‌గా మార్గదర్శకులు అయి యూనివర్శిటీ చరిత్రలో మొదటి గురువుగా ముద్ర వేసుకున్న దశరథరామిరెడ్డి ఆచార్య గురువర్యులు బి.డి.ఆర్ శిష్యులు ఆచార్యులుగా వి.ఎస్.యు., ఎస్.వి.యు., ఇతర యూనివర్శిటీలలో కామర్స్ డిపార్ట్‌మెంట్‌లలో ఎంతోమంది పనిచేస్తున్నారు. ఈ రోజు ఆయన సేవలుకు గుర్తింపుగా పీజీ సెంటర్‌కు స్పెషల్ ఆఫీసర్ ఆచార్య వీరారెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థి బృందాలు వాయినందన ప్రెస్‌వీధిలోని ఇందూరు వారి వీధిలోని బి.డి.ఆర్.నివాసానికి వెళ్లి, ఆయన భౌతిక కాయం వద్ద సంతాపాన్ని తెలియజేశారు. బి.డి.ఆర్. హయాంలో హాస్టల్, బిల్డింగ్స్, కొత్త కోర్సులను, క్యాంపస్ డెవలప్‌మెంట్ లాంటి వాటికి ప్రపోజల్స్ పంపించి, ఆర్థిక వనరులు ఇప్పించి అభివృద్ధి చేశారు. యూనివర్సిటీ అధికారులు, శిష్యులుగా ఉన్న ఆచార్యులు, అనేకమంది విద్యా ర్థులు, బంధువులు పాల్గొని అంతిమ యాత్ర నిర్వహి ంచారు. ఆయనకు భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు న్నారు. పెద్దకుమార్తె డాక్టర్ స్వప్న కావలి పీజీ కాలేజీ లో బోటనీ అధ్యాపకురాలుగా పని చేస్తున్నారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని 6 ఆవులు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రాజుపాలెం సమీపంలో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై ఆర్‌టిసి బస్సు ఢీకొని 6 ఆవులు మృతి చెందిన ఘటన సోమ వారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గడ్డి కోసం అడవిలోకి వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగి వచ్చే సమయంలో గుంపుగా రోడ్డు దాటుతుండగా జమ్మలమడుగు నుండి నెల్లూరుకు వేగంగా వెళ్తున్న బస్సు ఢీకొనడంతో ఆవులు అక్కడే మృతి చెందాయి.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కోవూరు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన కోవూరు జాతీయ రహదారి రామన్నపాలెం గేట్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. కావలి వైపు నుంచి నెల్లూరుకు వస్తున్న మోటార్ బైక్ ముందుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే సమయంలో వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో మోటార్ బైక్ పై ప్రయాణిస్తున్న దువ్వూరు గ్రామానికి చెందిన ప్రణయ్, కిట్టు, పండులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడ్డ ముగ్గురిని నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. వీరిలో పండు పరిస్థితి ప్రమాదకరంగా ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పరిశీలించి ప్రమాదానికి కారణమైన లారీని కోవూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి



ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతి రెడ్డిపాలెం గ్రామంలో పారి శుధ్యం పూర్తిగా పడకేసి ఉందని పంచాయతీ అధికారులకు ప్రత్యక్షంగా స్థానిక ఎంపిటిసి యద్దలపూడి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్‌లు చూపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో రోజురోజుకీ పారిశుధ్య పరిస్థితులు దిగజారుతున్నాయన్నారు. ఎన్నికల ముందు వరకు ఎక్కడా కనపడని మురుగు, చెత్త కుప్పలు ఇప్పుడు దర్శనమిస్తున్నాయన్నారు. పారిశుధ్యం పై అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడినట్లు విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. రోడ్లపై ఉన్న చెత్త కుండీలు నిండి కంపు కొడుతున్నాయన్నారు. గ్రామంలో ఇంటింటి చెత్తకుండీల వద్ద పడవేసిన చెత్తను తొలగించలేని పరిస్థితి ఏర్పడిందంటే నిర్లక్ష్యం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చ న్నారు. ఇంటింటి చెత్త సేకరించిన పారిశుధ్య కార్మికులు చెత్తను కుండీల వద్ద వేస్తున్నారన్నారు. కుండీల వద్ద పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్లు,ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించే ప్రక్రియ ఉండేదన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి సక్రంగా కొనసాగడం లేదన్నారు. గ్రామంలో మురుగు కాలువల క్లీనింగ్ కూడా తరచుగా జరగడం లేదన్నారు. గతంలో వారానికి 15 రోజులకు ఒకసారి మురుగు కాలవలు క్లీన్ చేసే ఆనవాయితీ ఉందన్నారు. ఆ కుప్పలు ప్రజలకు తీవ్ర అసౌకర్యానికి గురి కావడమే కాకుండా అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు.



నారా భువనేశ్వరిని కలిసిన 'కాకర్ల'

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు సోమవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనవెంట సతీమణి కాకర్ల ప్రవీణ, కుమార్తె కాకర్ల ధాత్రి, సోదరుడు కాకర్ల సునీల్ - సురేఖ దంపతులు తదితరులున్నారు.

రామోజీరావుకు నివాళులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వ్యాపారరంగంతో పాటు మీడియా రంగంలోనూ తనదైన ముద్ర వేసి తెలుగువారి ఖ్యాతిని దశదిశలా వ్యాపింప చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి చెరుకూరి రామోజీరావు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో రెడ్ ఆధ్వర్యంలో ఎమ్‌డి సాధిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో రామోజీరావు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు రామోజీరావు ప్రస్థానం గురించి మొదటి నుంచి నేటి వరకు వివరించారు. పత్రికారంగంలో, సినీరంగంలో ఉంటూ తెలుగుభాష అభివృద్ధికి ఆయన పాటుపడ్డారని వివరించారు. తెలుగు కోసం ప్రత్యేకంగా ఒక నిఘంటువు కూడా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో కుడుములు సుధాకర్ రెడ్డి, లక్కు కృష్ణప్రసాద్, డేవిడ్ రాజు, సామాజిక కార్యకర్త ఒంటేరు మల్లికార్జున, మేధా స్కూల్ కస్పాండెంట్ సుబ్బయ్య, గార్లపాటి సురేష్ బాబు, డాక్టర్ కె ఎన్ రాజు, సంద్ర వెంకటసుబ్బ నాయుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు హరికృష్ణ, బడుగు శ్రీనివాసులు షేక్ సంధాని, నెల్లూరు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు మూత



ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, మండల విద్యా వనరుల కార్యాలయం 11గంటలు సమయమైనా కార్యాలయాలకు తాళాలు వేసున్నాయని, అధికారులు హాజరు కాలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలిపేందుకు ప్రతి సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తుంది. మండలంలోని 16పంచాయతీల్లోని ప్రజల సమస్యలను తెలిపేందుకు వచ్చిన ప్రజలకు ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో సమస్యలను ఎవరికి తెలపాలో అర్థం కాలేదని సమస్యల అర్జీదారులు వాపోయారు. సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.



'ఆనం'ను కలిసిన కౌన్సిలర్ సూరా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డిని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి సోమవారం నెల్లూరులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఆయనవెంట నాయకులు అల్లంపాటి జయరాంరెడ్డి, దాసరి కృష్ణమోహన్ గౌడ్, పులిగోర్ల వెంకటసుబ్బయ్య, షేక్ ఖాజాపీరా, షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ మస్తాన్, పవన్ తదితరులు ఉన్నారు.

టపాసుల గోడౌన్ దగ్ధం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాల తిప్ప జాతీయ రహదారికి పక్కన ఉన్న టపాసులు గోడౌన్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడడంతో ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెంది టపాసుల గూడెం మొత్తం అగ్నికి ఆహుతైంది. టపాసులు గూడెంలో కప్పరాల తిప్పకు చెందిన లారీ(16) అనే యువకుడు లోపల ఉండటంతో తీవ్ర కాలిన గాయాలు కావడంతో, పరిస్థితి విషమంగా ఉందని, టపాసుల గూడెం యజమాని సుమంత్‌కు చిన్న కాలిన గాయాలు కావడంతో క్షతగాత్రులను కావలి రూరల్ సిఐ, ఎస్ఐ బొజ్జ, హెడ్ కానిస్టేబుల్ విజయ ప్రసాద్ పోలీస్ సిబ్బంది 108 సహకారంతో కావలి ఏరియాకు హాస్పటల్‌కు తరలించారు.

బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి



సినీనటులు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను సోమవారం టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న, దుత్తలూరు మాజీ ఎంపిపి రవీంద్ర, రాజా, నరసింహులు, మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, మా భాషా, మైనార్టీ నాయకులు రియాజ్, చింతనబోయిన శివకృష్ణ, హరీష్ యాదవ్, కొండయ్య యాదవ్, ఆలా రమేష్ యాదవ్, సోహెల్, సందాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : నందమూరి బాలయ్య బాబు పుట్టినరోజు సందర్భంగా మండల నందమూరి బాలయ్య ఫ్యాన్స్ అధ్యక్షులు ఆవుల సురేష్, ఉపాధ్యక్షుడు అశోక్ నాయుడు, వీరాభిమాని సీనియర్ నాయకులు ప్రేమల ఫిలిప్స్ ఆధ్వర్యంలో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో సోమవారం కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా బాలయ్య ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు ఎద్దుల రవి పాల్గొన్నారు. జిల్లా బాలయ్య అభిమానులు, కావలి వీరాభిమాని శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌విపాలెం మాజీ సర్పంచ్ కట్టిపల్లి భవాని, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్(చేజర్ల) :



మండలంలోని ఆదురు పల్లిలో సీనియర్ టిడిపి నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణసంచా పేల్చి కేక్ కటింగ్ నిర్వహించి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా చీర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారని, వాన రూపంలో వరుణదేవుడు కొత్త ప్రభుత్వానికి అక్షింతలతో ఆశీర్వదిస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో చీర్ల వెంకటేశ్వర్లు, చీర్ల వెంకటయ్య, పీర్ల వెంకటయ్య, సీనయ్య, చంద్రశేఖర్, పఠాన్ షానవాజ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి :



కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణం ముసునూరు లోని టిడిపి కార్యాలయంలో సినీ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ. కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలకృష్ణ అభిమానులు జ్యోతిబాబు రావు, చవల రామకృష్ణ, మలిశెట్టి వెంకటేశ్వర్లు పూలబొకే అందజేసి, ఆయనను ఆహ్వానించారు. భారీగా విచ్చేసిన టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, పోతుగంటి అలేఖ్య, అక్కిలిగుంట సూర్యప్రకాష్రావు, పొట్లూరు శ్రీనివాసులు, ఏగూరి చంద్రశేఖర్, ఆత్మకూరు నాగరాజు, కుల్లూరు అశ్విని, కార్యకర్తలు, బాలయ్య అభిమానులతో టిడిపి కార్యాలయం కిక్కిరిసింది.